ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
సోమవారం 25 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 2 pm

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో రెండు పాముల పట్టివేత

ఇద్దరు మహిళలు స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తింపు



శంషాబాద్ : శంషాబాద్ ఎయిర్ పోర్టులో పాములను తరలిస్తూ ఇద్దరు మహిళలు పట్టుబడ్డారు. ఇద్దరి నుంచి రెండు విషపూరిత పాములను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్ కు వచ్చారు. పాములను వీరు స్మగ్లింగ్ చేస్తున్నట్లుగా గుర్తించారు

# మహబూబాబాద్‌లో టెన్షన్

లగచర్ల బాధితులకు మద్దతుగా బీఆర్ఎస్ మహాధర్నా
కేటీఆర్, ముఖ్య నేతల రాక
కేటీఆర్ ఫ్లెక్సీలను చించివేసిన దుండగులు
ఆరాతీస్తున్న పోలీసులు


మహబూబాబాద్ : మహబూబాబాద్ మానుకొండలో టెన్షన్ వాతావరణం నెలకొంది. లగచర్ల బాధితులకు మద్దతుగా బీఆర్ఎస్ మహాధర్నా నిర్వహిస్తుండగా కేటీఆర్ ఫ్లెక్సీలను దుండగులు చించివేయడం ఉద్రికత్తకు దారితీసింది. దీంతో మానుకొండలో ఉద్రికత్త నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ తహసీల్దార్ కార్యాలయం వద్ద మహాధర్నాకు సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమానికి కేటీఆర్ , మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరుకాబోతున్నారు. ఫ్లెక్సీల చించివేతపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ధర్నాను అడ్డుకుంటామని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. దీంతో మహాధర్నాకు భారీ ఎత్తున పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అల్లర్లు జరిగే అవకాశం ఉండడంతో పోలీసులు అనుమతి ఇవ్వలేదు. హైకోర్టు కు వెళ్లి బీఆర్ఎస్ నేతలు అనుమతి తెచ్చుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు మాత్రమే అనుమతి ఉంది. కాగా ధర్నాకు గిరిజన నేతలు పెద్ద ఎత్తున చేరారు. కాంగ్రెస్ వారు ఫ్లెక్సీలు చింపడం సరికాదని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు.



# కాళేశ్వరం కమిషన్ ఎదుటకు 18 మంది ఇంజినీర్లు

విచారణ వేగవంతం
మేడిగడ్డ బ్యారేజీ కోసం పనిచేసిన డీఈఈ, ఏఈఈ బహిరంగ విచారణ
పలువురు ఐఏఎస్ లను కూడా ...


హైదరాబాద్ : కాళేశ్వరం కమిషన్ విచారణనే వేగవంతం చేసింది. 18 మంది ఇంజినర్లు విచారణకు ఈరోజు హాజరుకానున్నారు. విచారణ వేగంగా సాగుతుండటంతో మరింత లోతుగా చేపట్టాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగా కిందిస్థాయి అధికారులను కూడా విచారించాలని భావిస్తోంది. ఇవాళ కమిషన్ ముందుకు 18 మంది ఇంజినీర్లు హాజరుకాబోతున్నారు. మేడిగడ్డ బ్యారేజీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన డీఈఈ, ఏఈఈల బహిరంగ విచారణ ఉండబోతోంది. డిజైన్ మార్పులు, నిర్మాణంలో ప్రత్యక్ష సాక్షులైన ఇంజీనర్లతోపాటు పలువురు ఐఏఎస్ లను కూడా విచారణ ఎదుర్కొనున్నారు.



## కూతురుతో కలిసి తండ్రి ఆత్మహత్యాయత్నం

నిజామాబాద్ లో ఘటన

నిజామాబాద్: కూతురితో కలిసి తండ్రి చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన నిజామాబాద్ శివారులో చోటు చేసుకుంది. ఇంద్రాపూర్‌కు చెందిన రఘుపతి ఏడాదిన్నర కూతురు నేహ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. కూతురు అనారోగ్యంతో మనస్తాపం చెందిన రఘుపతి శివారులోని న్యాల్క మాసాని చెరువులో కూతురితో కలిసి తాను చెరువులో దూకాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహకారంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## సీఎం.. 28 సార్లు ఢిల్లీకి వెళ్లారు.. 28 రూపాయలు కూడా తేలేదు

దుద్యాల మండలంలో తొమ్మిది నెలలుగా ధర్నాలు
కనీసం దళిత, గిరిజనులను కలిసే సమయం లేదు
సొంత నియోజకవర్గంలోనే సీఎంకు తిరుగుబాటు
లగచర్లకు వెళ్లిన అధికారులకు నిరసన
అదే సీఎం వెళ్లుంటే ఉరికించి కొట్టేవారు
లగచర్ల రైతుల కోసం రాష్ట్రమంతటా ఆందోళన చేస్తాం
మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు



మహబూబాబాద్ : కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలో లగచర్ల తదితర గ్రామాల గిరిజన రైతులు, బీసీ రైతులు ప్రభుత్వంపై తిరగబడ్డారు. 3 వేల ఎకరాల భూములు పేద, చిన్న సన్నకారు రైతులు.. ఫార్మా విలేజ్ కు తీసుకుంటామంటే ముఖ్యమంత్రి ఈ ప్రభుత్వం కాగితాలు కదిలిస్తుంటే లంబాడా, బంజార ప్రజలు తొమ్మిది నెలలుగా ధర్నాలు చేస్తున్నారు అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మానుకొండల మహాధర్నాలో ఆయన మాట్లాడారు.

ముఖ్యమంత్రి మీరు మా ఓట్లతో గెలిచావు మా మాట విను నిర్ణయం మార్చుకోమన్నారని వారన్నారు. కానీ సొంత నియోజకవర్గంలో గెలిపించిన గిరిజన ఆడబిడ్డలను గానీ, దళిత సోదరులను గానీ కలుసుకునే సమయం లేదన్నారు. ఢిల్లీకి పోతున్నాడు.. వస్తున్నాడు.. ఇప్పటి వరకు 28 సార్లు పోయిండు.. 28 రూపాయలు కూడా తేలేదన్నారు. అట్లాంటి సీఎం సొంత నియోజకవర్గంలోనే తిరుగుబాటు ఎదుర్కొంటున్నారన్నారు. మొన్న అధికారులు వెళితే నిరసన వ్యక్తం చేశారన్నారు. అదే సీఎం వెళ్లి ఉంటే ఉరికించి గిరిజనులు కొట్టేవారన్నారు. నల్ల చట్టాల విషయంలో సంవత్సరం పాటు ఆందోళన చేస్తే ప్రధాని మోదీ సైతం వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అలాగే లగచర్ల రైతుల కోసం రాష్ట్రమంతటా అవసరమైతే 119 నియోజకవర్గాల్లో ధర్నా చేస్తామన్నారు.

## భూకేటాయింపులు రద్దు

సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు

హైదరాబాద్: జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. హౌసింగ్ సొసైటీలకు కేటాయించిన భూ కేటాయింపులను రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వాలు బుక్ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించింది. కాగా, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇళ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి అందించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధం నెలకొన్నది.

## బంజారాహిల్స్‌లో కారు బీభత్సం

అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టి..




హైదరాబాద్: హైదరాబాద్ బంజారాహిల్స్‌లో కారు బీభత్సం సృష్టించింది. సోమవారం ఉదయం అతివేగంగా దూసుకొచ్చిన కారు బంజారాహిల్స్ సిటీ సెంటర్ షాపింగ్‌మాల్ వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఎయిర్ బ్యాగ్స్ తెరచుకోవడంతో కారును నడుపుతున్న మహిళ క్షేమంగా బయట పడ్డారు. అందులోనుంచి బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్న ఆమెను వాహనదారులు రక్షించారు. అతికష్టంపై ఆమెను బయటకు తీసుకొచ్చారు. ఆమె మద్యం మత్తులో ఉన్నట్లుగా గుర్తించిన వారు.. పోలీసులకు సమాచారం అందించారు.